9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

అమరావతి సంపుటి : 8 సంచిక : 13 పేజీలు : 4 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక వెల : రూ.2.00 | సోమవారం 03 – ఆదివారం 09, ఏప్రిల్ 2023

AMARAVATI VOL : 8, ISSUE: 11, PAGES : 4 | ANDHRA PRADESH CAPITAL FIRST TELUGU WEEKLY PRICE: RS.2.00 | Mon 03 - Sun 09, Apr 2023

## సీఎం జగన్‌ను కలిసిన క్రీడాకారిణి షేక్ సాదియా అల్మస్



**రాజధాని వార్తలు, అమరావతి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ఏషియన్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ విన్నర్ షేక్ సాదియా అల్మస్ కలిశారు. షేక్ సాదియా అల్మస్ గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి. టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లో 2021 డిసెంబర్‌లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో ఆమె 3 స్వర్ణ పతకాలు, 1 రజత పతకం సాధించారు. షేక్ సాదియాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని సీఎం జగన్ ప్రకటించారు.

అదే విధంగా మంగళగిరిలో పవర్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, క్రీడాశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, షేక్ సాదియా తండ్రి సంధాని, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

VITAP.AC.IN

# పోలవరంపై సీఎం జగన్

**పోలవరం** ఎత్తుపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేస్తున్న రాద్ధాంతంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, శాసన సభ సమావేశాల్లో ఎండగట్టారు. మంగళవారం సభలో పోలవరంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా.. ప్రాజెక్టుకు సంబంధించిన పనుల గురించి వివరిస్తూనే, ప్రతిపక్ష నేత చేస్తున్న తప్పుడు ప్రచారాలను సూటిగా ప్రశ్నించారు సీఎం వైఎస్ జగన్.

చంద్రబాబు పాలనలో స్పిల్‌వే కాంక్రీట్ శంకుస్థాపన, ఐకానిక్ బ్రిడ్జ్ అండ్ కాపర్ డ్యామ్ పనుల పేరిట మరో శంకుస్థాపన, పునాది అయిపోయిందని ఇంకో శంకుస్థాపన, స్పిల్‌వేలో గేట్లకు సంబంధించిన పనులకు సంబంధించిన ఓ శంకుస్థాపన..ఇలా అవసరం లేని శంకుస్థాపనలతో కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందని గుర్తు చేశారు సీఎం జగన్. గేట్లకు సంబంధించిన.. స్పిల్‌వేలో గ్యాలరీ వాక్ అంటూ కుటుంబ సభ్యులతో ఫ్యామిలీటూర్ చేశారని, తద్వారా పోలవరం పనులు పూర్తయ్యాయనే భ్రమను జనాల్లో కలిగించే ప్రయత్నం చేశారన్నారు సీఎం జగన్. ఇవి మాత్రమే కాదు..

ఎన్నికలకు ముందు ప్రజలను మభ్యపెట్టాలనే ఉద్దేశంతో.. రూ.100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బస్సుల్లో జనాలను పోలవరం తరలించారని, 'జయము జయము చంద్రన్న' పాటతో ప్రత్యేకంగా భజన సైతం చేయించుకున్నారని సీఎం జగన్ ఎద్దేవా చేశారు. ఆ సమయంలో జయము జయము చంద్రన్న పాట ప్లే కాగా.. సభ మొత్తం నవ్వులు పూశాయి. కమీషన్ల కోసం కక్కుర్తి పడే ప్రాజెక్టును చంద్రబాబు తన చేతుల్లోకి తీసుకున్నారని, పైగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన గొంతు నొక్కారని సీఎం జగన్ గుర్తు చేసుకున్నారు. తమ పాలనలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన మెజార్టీ



పనులు పూర్తి చేసినట్లు.. పూర్తి వివరాలను సభకు వెల్లడించారు సీఎం జగన్. 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలకు గట్టిగా బుద్ధి చెప్పారని, ఇప్పుడు చేస్తున్న కుట్రలకు వచ్చే ఎన్నికల్లో కుప్పంలోనూ బాబుకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు.

వక్రీకరణ, అబద్దాలపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నారని సీఎం వైఎస్ జగన్ అన్నారు. తాను విజనరి అని చెప్పుకునే చంద్రబాబు వల్లే ప్రాజెక్టుకు కష్టాలు వచ్చాయన్నారు సీఎం జగన్. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నామని చంద్రబాబుకు ఎవరు చెప్పారు? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు ఒక్క ఇంచు కూడా తగ్గించమని సీఎం జగన్ సభాముఖంగా స్పష్టం చేశారు.

### చంద్రబాబే ఎత్తు తగ్గుతున్నారు: సీఎం జగన్

పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే పూర్తి చేయకుండానే కాఫర్ డ్యామ్ కట్టారని, మధ్యలో మూడు పెద్ద ఖాళీలు వదిలి పెట్టారని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రగతిపై స్వల్ప కాలిక చర్చలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆర్థిక నష్టంతో పాటు నిర్మాణంలో విపరీతమైన జాప్యం జరిగిందని తెలిపారు.

దిగువ కాఫర్‌డ్యామ్‌కు కూడా భారీ నష్టం వాటిల్లిందని, పునాదిపైన, లోపల కలిపి 35.6 మీటర్ల మేర గుంట ఏర్పడిందని తెలిపారు. చంద్రబాబు తప్పిదాలతోనే పోలవరానికి ఈ పరిస్థితి వచ్చిందని సీఎం జగన్ అన్నారు. వక్రీకరణ, అబద్దాలపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తాను విజనరి అని చెప్పుకునే చంద్రబాబు వల్లే ప్రాజెక్టుకు కష్టాలు వచ్చాయని తెలిపారు. కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్టును తన చేతుల్లోకి తీసుకున్నారు. 2013–2014 అంచనాల ప్రకారమే ప్రాజెక్టు కడతామని చెప్పారని అన్నారు. దీనిపై ప్రశ్నిస్తే అప్పట్లో అసెంబ్లీలో తమ గొంతు నొక్కారని అన్నారు.

పోలవరం ప్రాజెక్టు కాదు.. చంద్రబాబే ఎత్తు తగ్గుతున్నారని తెలిపారు. చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో కూడా చంద్రబాబుకు ఓటమి తప్పదని అన్నారు. ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టి పోలవరం ప్రాజెక్టును తీసుకున్నారని చెప్పారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నామని చంద్రబాబుకు ఎవరు చెప్పారు? అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు ఒక్క ఇంచు కూడా తగ్గించమని సీఎం జగన్ తెలిపారు.

పోలవరం టూర్ పేరుతో రూ.100 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని సీఎం జగన్ తెలిపారు. పోలవరం వద్ద తన అనుచరులతో చంద్రబాబు భజన చేయించుకున్నారని చెప్పారు. 2023 ఖరీఫ్ కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. ఉక్కు సంకల్పంతో పోలవరం నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. కేంద్రం సమకారంతో ఆర్‌అండ్‌ఆర్ పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం వద్ద వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును వైఎస్సార్‌కు అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును తన తండ్రి వైఎస్సార్ ప్రారంభించారని ఆయన వారసుడిగా కచ్చితంగా ప్రాజెక్టును తాను పూర్తి చేస్తానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.



రాజధాని వార్తలు

# పెగాసెస్ ప్రకంపనలు

రాష్ట్రంలో పెగాసెస్ ప్రకంపనలను సృష్టిస్తోంది. ఇజ్రాయెల్‌కు చెందిన టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ సంస్థ ఎన్ఎస్‌వో గ్రూప్ అభివృద్ధిపరిచిన సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ పేరే పెగాసెస్. ఉగ్రవాదులు, నేరగాళ్ల ఆచూకీకోసం తయారైన సాఫ్ట్‌వేర్ ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని గతప్రభుత్వం (తెలుగుదేశం) ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించిందని నాలుగు రోజుల క్రితం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించడం కలకలం రేపింది. ఇజ్రాయేల్‌కు చెందిన వ్యక్తులు రూ.25 కోట్లకు తనకు కూడా అమ్మడానికి ప్రతిపాదన చేశారని అయితే ప్రతిపక్షాల కదలికలను, ఆనుపానులను తెలుసుకుంటానికి జర్నలిస్టులపై నిఘాను పెట్టడానికి దీనిని ఉపయోగించడం రాజ్యాంగ విరుద్ధం కాబట్టి తాను ఆ కంపెనీకి నో చెప్పినట్లు ఆమె వెల్లడించారు.

స్మార్ట్‌ఫోన్ల నుంచి రహస్యంగా సమాచారం సేకరించేందుకు పెగాసెస్ పనికొస్తుంది. ఈ మాల్‌వేర్ లేదా స్పైవేర్ ఉన్న స్మార్ట్‌ఫోన్ల మైక్రోఫోన్, కెమెరా నియంత్రణ ఇతరుల చేతుల్లోకి వెళ్లిపోతుంది. కావాలనుకుంటే ఇ-మెయిళ్లు, లొకేషన్ డేటాను కూడా సంపాదించొచ్చు. ఎన్‌క్రిప్టెడ్ (రహస్యమైన సంకేత భాషలోకి మార్చేసిన) ఆడియో ఫైళ్లను, మెసేజీలను (వాట్సాప్ లాంటివి) కూడా పెగసస్ ద్వారా వినడానికి, చదడానికి యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్ తయారుచేసే కాస్పర్‌స్కై నివేదిక చెబుతోంది.

2010లో ఏర్పాటైన ఎన్ఎస్‌వో గ్రూపు తెలిపిన మేరకు ఈ పెగసస్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలకు మాత్రమే విక్రయించారు. ఉగ్రవాదం, నేరాల నిరోధమే లక్ష్యంగా తాము ఈ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశామని ఆ సంస్థ చెబుతోంది. 2017లో దుబాయ్ మానవహక్కుల కార్యకర్త అహ్మద్ మన్సూర్ తొలిసారి ఈ పెగసస్ సాఫ్ట్‌వేర్‌ను గుర్తించారు. అప్పట్లో ఆయన స్మార్ట్‌ఫోన్ కూడా ఈ మాల్‌వేర్ బారినపడటంతో ఈ విషయం బయటకొచ్చింది. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఎస్ఎంఎస్‌లు వస్తుండటంతో అతడు తన ఫోన్‌ను సైబర్ సెక్యురిటీ సంస్థ సిటిజన్ ల్యాబ్‌లో చెక్ చేయించాడు. 2016 నుంచే ఆండ్రాయిడ్‌తో పాటు ఐఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్‌లతో కూడిన స్మార్ట్‌ఫోన్లలో పనిచేస్తున్నట్లు గుర్తించారు.

స్మార్ట్‌ఫోన్లలో పెగసస్ సాఫ్ట్‌వేర్ చేరినా దాన్ని గుర్తించడం చాలా కష్టం అంటున్నారు సైబర్ నిపుణులు. వాట్సాప్ కాల్ ద్వారా కూడా ఈ ప్రోగ్రామ్ మన ఫోన్‌లోకి చొరపడొచ్చని పేర్కొంటున్నారు. వాట్సాప్ కాల్‌ను మీరు కట్ చేసేసినా సరే.. ఈ సాఫ్ట్‌వేర్ మన ఫోన్లోకి చేరుతుంది. ఇ-మెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా కూడా ఇతరుల ఫోన్లలోకి పంపొచ్చు. సైబర్ సెక్యూరిటీ నిపుణులు కూడా గుర్తించకుండా ఉండేందుకు తనను తాను చెరిపేసుకోగల (ఎరేజ్) సౌకర్యం కూడా దీంట్లో ఉంది. లొకేషన్ డేటా, స్క్రీన్‌షాట్లు తీయడం, టైపింగ్ తాలూకు ఫీడ్‌బ్యాక్ లాగ్స్‌ను సేకరించడం పెగసస్‌కు ఉన్న అదనపు సామర్థ్యాలు. మన కాంటాక్ట్‌ల వివరాలు, బ్రౌజింగ్ హిస్టరీ, మైక్రోఫోన్ రికార్డింగ్స్‌తోపాటు బ్యాంక్, క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాలను కూడా హ్యాకర్‌కి చేరవేస్తుంది.

ఇతర అప్లికేషన్ల మాదిరిగా అన్ ఇన్‌స్టాల్ చేసిన తర్వాత కూడా స్మార్ట్‌ఫోన్‌లో అవశేషాలు వదిలిపెట్టదు. కొంతకాలం కింద వాట్సాప్ సంస్థ ఈ పెగసస్ విషయంలో ఎన్ఎస్‌వో గ్రూపుపై కోర్టులో దావా వేసింది. ఈ క్రమంలోనే ఫేస్‌బుక్‌కు చెందిన మెసేజింగ్ ప్లాట్‌ఫార్మ్ వద్ద పెగసస్ బాధితుల జాబితా ఉన్నట్లు స్పష్టమైంది. స్మార్ట్‌ఫోన్‌లో పెగసస్ ఉన్నట్లు తెలిస్తే ఆ ఫోన్‌ను వదిలించుకోవడం మినహా వేరే మార్గం లేదని సైబర్ సెక్యూరిటీ నిపుణులు చెబుతున్నారు.

రాష్ట్రంలో ఈ విశయంపై తీవ్ర వాదోపవాదాలు జరగడానికి కారణం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షనాయకుడిగా పాదయాత్ర చేపట్టి సాయంత్రం తాడేపల్లిలో తాను నిర్మించుకున్న ఇంటినుంచి ఎవరితో ఏం మాట్లాడినా అధికార పక్షానికి తెలిసిపోతూ ఉండటంతో ప్రతి రోజు తప్పనిసరిగా హైదరాబాద్ చేరుకునేవారు. దీంతో అప్పటి అధికార పార్టీ పెగాసెస్‌ను వాడిందని ప్రస్తుత అధికారపార్టీ బలంగా నమ్ముతోంది. ఒకవేళ అదే నిజమైతే రాష్ట్రంలోని ఎంతమంది జర్నలిస్టులు, న్యాయమూర్తులు, మేధావివర్గాలపై పెగాసెస్ ప్రయోగించారన్నది తెలుసుకోవడాని సమగ్ర దర్యాప్తు జరిపించాలి.

VITAP.AC.IN

# విద్యాశాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమీక్ష



అమరావతి.

విద్యాశాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష.

ఈ సందర్భంగా సీఎం ఏమన్నారంటే%%ా:

●స్కూళ్లకు వస్తున్న విద్యార్థులపై నిరంతరం ట్రాకింగ్ ఉండాలన్న సీఎం

●సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థతో క్షేత్రస్థాయిలో విద్యాశాఖ ఇప్పటికే సినర్జీతో ఉంది:

●దీన్ని మరింత సమర్థవంతంగా వాడుకోవాలి :

●పిల్లలు పాఠశాలకు రాని పక్షంలో తల్లిదండ్రులకు మెసేజ్ వెళ్తుంది :

●అయినా పిల్లలు బడికి రాని పక్షంలో తల్లిదండ్రులను ఆరా తీస్తున్నారు:

●పిల్లలను బడికి పంపేలా అమ్మ ఒడిని అందిస్తున్నాం:

●ఇంటర్మీడియట్ వరకూ అమ్మ ఒడి వర్తిస్తుంది:

●ఆ తర్వాత కూడా విద్యాదీవెన, వసతి దీవెన ఉన్నాయి:

●ఇలా ప్రతి దశలోనూ చదువులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది:

%--% ఇలా ప్రతి విద్యార్థిని కూడా ట్రాక్ చేస్తున్నాం :

%--% అందుకే డ్రాప్అవుట్ అనే ప్రశ్నే ఉత్పన్నం కాకుండా అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నాం:

●దీనిపై ఎప్పటికప్పుడు సమర్థవంతమైన పర్యవేక్షణ జరగాలి:

వచ్చే విద్యాసంవత్సరంలో విద్యాకానుకపై సీఎం సమీక్ష.

●విద్యార్థులకు పంపిణీచేయాల్సిన పుస్తకాల ముద్రణ ముందుగానే పూర్తిచేయాలని సీఎం ఆదేశాలు.

జమే 15 నాటికి అన్నిరకాలుగా సిద్ధమవుతున్నామన్న అధికారులు.

సబ్జెక్టు టీచర్ల పైనా సీఎం సమీక్ష.

●పిల్లలకు ప్రతి సబ్జెక్టులోనూ పట్టుకోసం ఈ విధానాన్ని తీసుకు వచ్చామన్న సీఎం.

●దీనివల్ల చక్కటి పునాది ఏర్పడుతుందని, పిల్లల్లో నైపుణ్యాలు మెరుగుపడుతాయన్న సీఎం.

●గతంలో సబ్జెక్టు టీచర్లకు మంచి శిక్షణ ఇవ్వాలని సీఎం ఆదేశాల నేపథ్యంలో సబ్జెక్టు టీచర్లకు బోధనా పద్ధతులపై ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సులు ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్.

●మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో బోధనా పద్ధతుల్లో నైపుణ్యాలను పెంచేలా కోర్సు.

●వచ్చే రెండేళ్లపాటు ఈ సర్టిఫికెట్ కోర్సు కొనసాగుతుందన్న అధికారులు.

●1998 డీఎస్సీ అభ్యర్థులకు ఈ వేసవిలో శిక్షణా తరగతులు.

●పిల్లల సంఖ్యకు తగినట్టుగా సమీక్ష చేసుకుని వారి అవసరాలకు అనుగుణంగా టీచర్లను నియమించాలని సీఎం ఆదేశం.

●ఇక ప్రతిఏటా కూడా దీనిపై సమీక్ష చేసుకోవాలన్న సీఎం. ఆ మేరకు మార్పులు, చేర్పులు చేసుకోవాలన్న సీఎం.

●పిల్లలకు ఎక్కడా కూడా టీచర్లు సరిపోలేదన్న మాట రాకూడదన్న సీఎం.

●ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీ) ఏర్పాటుపై సీఎం సమీక్ష.

●సీఎం ఆదేశాల మేరకు జూన్ నాటికి తరగతి గదుల్లో ఐఎఫ్‌పీలు ఏర్పాటు చేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్టు అధికారుల వెల్లడి.

స్కూలు పిల్లలకు టోఫెల్ సర్టిఫికేట్ పరీక్షలపై సీఎం సమీక్ష.

3 నుంచి 5గ్రేడ్ల ప్రైమరీ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు.

ఉత్తీర్ణులైన వారికి టోఫెల్ ప్రైమరీ సర్టిఫికెట్.

6 నుంచి 10 గ్రేడ్ల వారికి జూనియర్ టోఫెల్ పరీక్షలు.

వీరికి జూనియర్ స్టాండర్డ్ టోఫెల్ పరీక్షలు.

మొత్తం మూడు దశల్లో వీరికి టోఫెల్ పరీక్ష.

ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష.

జూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్, రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్ష.

ఈ పరీక్షలకోసం విద్యార్థులను, టీచర్లను సన్నద్ధం చేసేలా ఇ%--% కంటెంట్ రూపొందించాలని సీఎం ఆదేశం.

●విద్యార్థులకు ట్యాబుల పంపిణీ, వారు వినియోగస్తున్న తీరుపై సీఎంకు వివరాలు అందించిన అధికారులు.

●ట్యాబులు ఎక్కడ రిపేరు వచ్చినా వెంటనే దానికి మరమ్మతు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం.

●దీనికి సంబంధించి ఇప్పటికే ఎస్ఓపీ తయారుచేశామన్న అధికారులు.

●ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా.. వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూల్లో ఉంచాలన్న సీఎం.

●ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్థులకు అప్పగిస్తున్నామన్న అధికారులు.

●సీఎం ఆదేశాల మేరకు పదోతరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్న అధికారులు.

●గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్న అధికారులు.

●ఎక్కడా ప్రశ్నపత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామన్న అధికారులు.

●నో మొబైల్ జోన్స్‌గా పరీక్ష కేంద్రాలను మార్చామని, ఎవ్వరికీ కూడా మొబైల్ అనుమతిలేదని తేల్చిచెప్పిన అధికారులు.

●ప్రశ్న ప్రత్రాల్లో క్యూ ఆర్ కోడ్ ప్రతీ ప్రశ్నకూ ఇచ్చామన్న అధికారులు.

●దీనివల్ల ఎక్కడ నుంచి, ఏ సెంటర్ నుంచి, ఏ విద్యార్థికి సంబంధించిన ప్రశ్నపత్రం లీక్ అయ్యిందో సులభంగా తెలుసుకునే అవకాశం ఉందని తెలిపిన అధికారులు.

●ఈ చర్యలు కారణంగా ఎలాంటి సమస్యలు లేకుండా పరీక్షలు జరుగుతున్నాయన్న అధికారులు.

●ఇంటర్మీడియట్ పరీక్షల్లో కూడా ఇలాంటి చర్యలే తీసుకున్నామన్న అధికారులు.

●ప్రతి పరీక్షా గదిలో కూడా సీసీ కెమెరాలు పెట్టామన్న అధికారులు.

●మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలని సీఎం ఆదేశం.

●ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ పూర్తిస్థాయిలో చేయాలన్న సీఎం.

●ఇప్పటికే వేయి ప్రభుత్వ స్కూళ్లు అఫిలియేట్ అయ్యాయని, మిగిలిన స్కూళ్లు కూడా చేసేందుకు అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు.

●ప్రభుత్వ పాఠశాలల్లో రెండో దశ నాడు ●నేడు కింద పనులపైనా సమీక్షించిన సీఎం.

●ప్రాధాన్యతా క్రమంలో పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్న అధికారులు.

సమీక్షా సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ప్రభుత్వసలహాదారు ఎ సాంబశివారెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, ఇంటర్ మీడియట్ విద్య కమిషనర్ ఎం వీ శేషగిరిబాబు, పాఠశాల విద్యాశాఖ (మౌలికవసతులు) కమిషనర్ కాటమనేని భాస్కర్, ఎస్ఎస్ఏ ఎస్పీడీ బి శ్రీనివాసులు, మిడ్ డే మీల్స్ డైరెక్టర్ నిధి మీనా, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఎండీ సీఎన్ దీవాన్‌రెడ్డి, నాడు నేడు టెక్నికల్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ బి ప్రతాప్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జోరుగా నిర్మాణాలు పూర్తిచేసుకుంటున్న జగనన్న కాలనీల్లోని ఇళ్లు...

నెల్లూరు కల్లూరపల్లిలో టిడ్కో ఇళ్లు





నెల్లూరు వెంకటేశ్వరపురంలో టిడ్కో ఇళ్లు







SPSR Nellore District, Kavali Urban, Mega Layout



Bapatla District, Battiprolu, Vellaturu Layout



Anakapalli District, Yelamanchili, Marribanda Layout



Anakapalli District, Yelamanchili, Marribanda Layout



Sri Satya Sai District, Gorantla, Mallapalli Layout




Guntur District, Mangalagiri, Atmakur Layout




Nandyal District, Dhone, Dorapalli Gutta Layout



West Godavari District, Tadepalli Gudem, Peda Tadepalli Layout




NTR District, Surampalli Layout



Eluru District, Ungutur, Chebrolu Layout



SPSR Nellore District, Nellore, Venkateswara Puram Layout




Chittoor District, Palamaneru Layout



Tirupathi District, Venkatagiri Layout

## పరమతాల ఉచ్చులో పడొద్దు

- ఆదివాసీలకు స్వాత్మానందేంద్ర హితవు
- అల్లూరి ఏజెన్సీలో పర్యటించిన ఉత్తరాధికారి



విశాఖ: మత ప్రబోధకులు చూపించే కపట ప్రేమను ఆదివాసీలంతా గమనించాలని, పరమతాల ఉచ్చులో పడొద్దని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి అన్నారు. అన్యమతాల ప్రలోభాలకు లొంగొద్దని, కన్నతల్లి లాంటి స్వధర్మాన్ని ఆచరించాలని సూచించారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు ఏజెన్సీలో ఆయన పర్యటించారు. తొలుత పాడేరులోని మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అక్కడి నుండి హుకుంపేట మండలం తడిగిరి పంచాయతీ ఉక్కుర్భ గ్రామానికి వెళ్ళారు. అక్కడ గిరిజనులు నిర్మించుకున్న భీమలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వహణ పట్ల గిరిజనులు చూపుతున్న శ్రద్ధాసక్తులను చూసి సంతోషం వ్యక్తం చేసారు. ఎంత ఖర్చయినా వెనుకాడకుండా ఆలయానికి కరెంటు సదుపాయం కల్పించాలని అక్కడే ఉన్న అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణకు సూచించారు. ఈసందర్భంగా స్వాత్మానందేంద్ర స్వామి ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధిలో వెనుకబడి ఉండొచ్చు గానీ, విజ్ఞతను చూపడంలోను, ఆదరాభిమానాలను చాటడంలోను గిరిజనులు ముందుంటారని ప్రశంసించారు. ఆదివాసీలు అదృష్టవంతులని, ఎక్కడో అయోధ్యలో ఉండే రామచంద్ర ప్రభువు గిరిజనులతో కలిసి జీవించడమే దీనికి నిదర్శనమని చెప్పారు. పదిమందికి సాయపడాలని హిందూ ధర్మం బోధిస్తోందని అన్నారు. గిరిజనులంతా నిత్యం భగవన్నామ స్మరణతో గడపాలని, ఆలయాలను దర్శించాలని సూచించారు. విశాఖ శ్రీ శారదాపీఠం చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం అల్లూరి ఏజెన్సీలో అనేక ఆలయాలను నిర్మించిందని గుర్తు చేసారు. స్వాత్మానందేంద్ర స్వామి వెంట వీ హెచ్ పీ నాయకులు, సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ రాధాకృష్ణ, పలు ధార్మిక సంఘాల కార్యకర్తలు, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

తానా-సిరివెన్నెల సాహితీపురస్కారం - 2023
ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)
సాహిత్య విభాగం
తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో



తెలుగు పద్యకావ్యాలు / గేయ కావ్యాలలో పోటీలు
విజేతకు లక్ష రూపాయల నగదు పురస్కారం
మీ కావ్యాలు అందవలసిన చివరితేది : మే 31, 2023
ఫలితాల ప్రకటన : జూన్ 30, 2023 లోపుగా
ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులకు, రచయితలకు శుభవార్త
ప్రముఖకవి పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి సంస్మరణలో తెలుగు పద్య కావ్యాలు / గేయ కావ్యాలలో పోటీలకు మీకు ఆహ్వానం పలుకుతున్నాము.

నియమ నిబంధనలు

- అంశం : 1. సమకాలీన సామాజిక సమస్యలు-పరిష్కారాలు, 2. మానవ సంబంధాలు- కుటుంబవిలువలు 3. ప్రకృతి-పర్యావరణం, 4.యువతరం-భవిష్యత్తు, 5. దేశభక్తి-జాతీయవాదం అంశాలలో ఏదైనా ఒక అంశం తీసుకుని పద్యకావ్యం లేదా గేయకావ్యం గాని 60 పేజీలకు (ఎ4 సైజులో) మించకుండా ఉండేట్లుగా రాసి పంపవలసినదిగా మనవి.
- ఇప్పటికే ముద్రించబడిన, సామాజిక మాధ్యమాలలో, వెబ్ పత్రికలలో ప్రచురితమైన రచనలు ఈ పోటీలకు అర్హం కావు.
- కేవలం ఈ పోటీ కోసం వ్రాసిన మీ స్వీయరచనలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటాము. ఆ మేరకు హామీపత్రం జతచేయడం తప్పనిసరి.
- మీరు పంపే రచనలతోపాటు మీ ఛాయాచిత్రాన్ని, పూర్తిపేరు, చిరునామా, ఫోన్ నెంబర్, వాట్సాప్, ఇమెయిల్‌ను జతపరచవలెను.
- మీరు రాసిన కావ్యాన్ని స్కాన్ చేసి కానీ, తెలుగు డి.టి.పి. చేసి కానీ పంపించండి.
- డి.టి.పి. ప్రతిని ఈ-మెయిల్ రూపంలో tanasirivennela@gmail.com గాని, వాట్సాప్ రూపంలో అయితే +19725911208 కు పంపవలెను.
- మాకు అందిన కావ్యాలలో బహుమతి పొందిన కావ్యాన్ని, మేము ఎంపిక చేసిన కొన్ని కావ్యాలను తానా సంస్థ ఇ-పుస్తకంగా ప్రచురిస్తాము.
- మీరు పోటీలకు పంపిన కావ్యాలను తిరిగి మీకు పంపడం సాధ్యం కాదు. రచయితలే మూలప్రతిని తమవద్ద ఉంచుకోవడం మంచిది.
- న్యాయనిర్ణేతల ఎంపికపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.

అంజయ్యచౌదరి లావు
అధ్యక్షులు, తానా

చిగురుమళ్ళ శ్రీనివాస్
సమన్వయ కర్త, తానా ప్రపంచ సాహిత్య వేదిక

డా॥ ప్రసాద్ తోటకూర
నిర్వాహకులు
తానా ప్రపంచ సాహిత్య వేదిక

# షారుఖ్ ఖాన్ ఒక ఎమోషన్

**మాల చక్రవర్తి ద్వారా...**

**"అతను ఇకపై నటుడని నేను అనుకోను, అతను ఎమోషన్" అని జాన్ అబ్రహం ఇటీవల తన సహనటుడు షారుఖ్ ఖాన్ గురించి, వారి చిత్రం పఠాన్ ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించిన తర్వాత మీడియాతో చర్చా సందర్భంగా చెప్పారు. గా=ఖ ఇంత ఖచ్చితంగా వర్ణించబడలేదు.**

దూరదర్శన్ యొక్క ఫౌజీ (1989) నుండి SRK కెరీర్‌ను అనుసరించినందున, అతను ఎప్పుడూ నటుడని నేను వ్యక్తిగతంగా అనుకోను. స్వదేస్ లేదా చక్ దే ఇండియా వంటి కొన్ని చిత్రాలను మినహాయించి, షారుఖ్ ఎల్లప్పుడూ విభిన్న పాత్రల ద్వారా తన మార్గాన్ని చవిచూశాడు. అతను మతిస్థిమితం లేని దొంగగా, క్రూరమైన కిల్లర్‌గా, సాత్వికమైన డాన్‌గా, విధేయతతో కూడిన కొడుకుగా లేదా తీవ్రమైన ప్రేమికుడిగా నటించినా, అతను ఎల్లప్పుడూ షారూఖ్‌గా మిగిలిపోయాడు, ప్రక్కనే ఉన్న ప్రేమగల కుర్రాడిగా చిరునవ్వుతో మరియు చాచిన చేతులు. అతని విజయగాథ నేరుగా చలనచిత్రం నుండి బయటపడింది – ఢిల్లీకి చెందిన ఔత్సాహిక నటుడు, చలనచిత్ర సంబంధాలు, సగటు రూపాలు మరియు సాధారణ నటనా నైపుణ్యాలు లేకుండా భారీ సూపర్ స్టార్, బ్రాండ్ అంబాసిడర్, చలనచిత్ర నిర్మాత మరియు ప్రపంచంలోని అత్యంత సంపన్న నటులలో ఒకరిగా ఎదిగారు. అతని పట్టుదల, శక్తి మరియు కాదనలేని ఆకర్షణ అతన్ని మూడు దశాబ్దాలకు పైగా హిందీ చిత్రాలలో అగ్ర శ్రేణిలో ఉంచింది. అతను చెడు సమీక్షలు, చెడు చలనచిత్రాలు, ప్రతికూల మీడియా మరియు రాజకీయంగా ప్రేరేపించబడిన వివక్షను దయ, హాస్యం మరియు చాలావరకు సమస్యాత్మకమైన నిశ్శబ్దంతో తప్పించుకున్నాడు.

అతని అభిమానులకు, SRK వారి వయస్సు, లింగం మరియు సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ 'భావోద్వేగానికి' ప్రాతినిధ్యం వహిస్తాడు. యువకులు అతనిని రోల్ మోడల్‌గా చూసుకున్నట్లే, తరతరాల మహిళలు అతని శృంగార వ్యక్తిత్వంపై మూర్ఛపోయినా లేదా కొడుకు/సోదరుడుగా భావించి కౌగిలించుకోవాలని కోరుకుంటున్నా అతన్ని ఆరాధిస్తారు. నేను అతనిని వేదికపై చూశాను మరియు అతని మనోజ్ఞతను, స్వీయ-నిరాశ కలిగించే తెలివిని మరియు అతని ప్రేక్షకులతో అతను కలిగి ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని అనుభవించాను. మీరు షారుక్‌కి అభిమాని అయితే, మీరు అతన్ని మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా భావిస్తారు. ఇప్పటికీ ప్రతి వారం అతని ఇంటి వెలుపల గుమికూడి అతనిని ఆరాధించే అభిమానుల సంఖ్య భారతదేశంలో ఎదగని వ్యక్తులు ఊహించలేనంతగా ఉంది, డేవిడ్ లెటర్‌మాన్ తన నెట్‌ఫ్లిక్స్ టాక్-షో కోసం %గా=ఖ%పై నీడనిచ్చినప్పుడు అతని దిగ్భ్రాంతిలో ప్రతిబింబిస్తుంది.

పఠాన్ యొక్క అద్భుత విజయం, చాలా వరకు షారుఖ్ ఖాన్ పట్ల ఈ భావోద్వేగ ప్రతిస్పందన యొక్క వ్యక్తీకరణ. బాలీవుడ్‌లో వరుస విపత్తుల తర్వాత ఈ బాక్సాఫీస్ బొనాంజాకు దోహదపడిన అనేక అదనపు అంశాలు ఉ ండవచ్చు. SRK 4 ½ సంవత్సరాల తర్వాత పెద్ద స్క్రీన్‌పై మొదటిసారి కనిపించినందుకు అతని అభిమానుల సంఖ్య యొక్క ఉత్సాహం ఈ ఉత్సాహానికి కారణం కావచ్చు. 'జీరో'గా ఉన్న పరాజయాన్ని, అంతకు ముందు జరిగిన అనేక దవ్వులను ప్రజలు మరచిపోయారు మరియు క్షమించారు. ప్రజలను వారి OTT విపరీతంగా చూడటం నుండి పెద్ద స్క్రీన్‌లకు ఆకర్షించే శక్తిని కలిగి ఉ న్న హిందీ సినిమాలో భారీ బడ్జెట్, కుటుంబ-స్నేహపూర్వక, ఆల్-అవుట్ మాస్ ఎంటర్‌టైనర్‌కు ఇది సహజ ప్రతిస్పందన కావచ్చు. వారి యవ్వనానికి ప్రాతినిధ్యం వహించే వ్యక్తి యొక్క మ్యాజిక్‌ను పునఃసృష్టి చేయడానికి ఒక వ్యామోహంతో కూడిన ప్రయత్నంగా వీక్షించిన వ్యక్తుల సమూహం కూడా ఉండవచ్చు – బహుశా ఉల్లాసవంతమైన అభిమన్యు రాయ్, రొమాంటిక్ రాజ్/రాహుల్ లేదా అండర్ డాగ్స్ ఛాంపియన్, కబీర్ ఖాన్ .

సినిమాని ప్రజలు ఇంత ఉత్సాహంగా చూడడానికి మరో కారణం కూడా ఉండవచ్చు. పఠాన్‌ని చూడటానికి థియేటర్‌కి వెళ్లడం ఇప్పుడు ఇటీవలి సంవత్సరాలలో దేశాన్ని అణిచివేస్తున్న రద్దు సంస్కృతికి వ్యతిరేకంగా నిరసన చర్య. దీపికా పదుకొణె ఆరెంజ్ బికినీ ధరించి, కొన్ని వర్గాలకు మతపరమైన మరియు జాతీయ ప్రాముఖ్యత కలిగిన రంగులో ఉన్నట్లు చూపించే ఒక పాట ప్రమోషనల్‌గా విడుదలైనప్పటి నుండి, అనేక రాష్ట్రాల్లో రైట్‌వింగ్ కార్యకర్తల నుండి సినిమాపై నిషేధం విధించాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులను అనుసరించి బహిరంగ బహిష్కరణకు డిమాండ్లు వచ్చాయి. షోలకు అంతరాయం కలిగించే బెదిరింపులు, థియేటర్లను ధ్వంసం చేయడం, వ్యక్తిగత దూషణలు షారుఖ్ మరియు దీపికలకు హత్య బెదిరింపుల స్థాయికి వెళ్లాయి. రాజకీయ నాయకులు, మీడియా మరియు వినోద పరిశ్రమల్లోని పెద్దలు మరియు సోషల్ మీడియా ఉనికిని కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం, సామూహిక అశాంతి మరియు వ్యక్తిగత భద్రతా ప్రమాదాల భయాన్ని కలిగించడంతో ఈ సమస్య చుట్టూ వివాదం తీవ్రంగా ఉంది. వారి క్రెడిట్‌కి, పఠాన్ నిర్మాతలు వివాదంలో చిక్కుకోవడాన్ని ప్రతిఘటించారు, ప్రచార కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు, ట్రాక్‌లో ఉండి, కట్‌లు లేకుండా సినిమాను విడుదల చేశారు. ప్రజలు పెద్దఎత్తున స్పందించారు, బహిష్కరణ బ్రిగేడ్‌కు వారు నిర్దేశించలేరని స్పష్టమైన సందేశాన్ని పంపారు.

కారణం ఏమైనప్పటికీ, పఠాన్ జగ్గర్‌నాట్ బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టి, %=ఖీ%ని నవ్వుతూ బ్యాంక్‌కి పంపుతోంది. కింగ్ ఈజ్ బ్యాక్ ఆన్ హిస్ సింహాసనం, కనీసం అతని తదుపరి విడుదల వరకు!

సినిమా కూడా చాలా కోరుకునేలా మిగిలిపోయింది. నేను దానిని ఒక్క వాక్యంలో వర్ణించగలను – ఇది పొడవుగా ఉంది, ఇది బిగ్గరగా ఉంది, ఇది అశాస్త్రీయంగా ఉంది మరియు దీనికి విపరీతమైన పేలుళ్లు ఉన్నాయి! ఇది అవుట్ అండ్ అవుట్ యాక్షన్ సినిమా అని గమనించాలి. SRK సాధారణంగా మూర్తీభవించిన శృంగారం చాలా తక్కువ. ఒక్కసారి కూడా చేతులు చాచలేదు. కేవలం రెండు పాటలు మాత్రమే ఉన్నాయి మరియు వాటిలో ఒకటి చివరిలో తారాగణం %డ% క్రెడిట్‌లతో వస్తుంది. YRF ఫిల్మ్ మరియు ఒక్క షిఫాన్ చీర కూడా గాలిలో రెపరెపలాడుతోంది! చిత్రనిర్మాతలు ప్రతి మిషన్ ఇంపాజిబుల్ మరియు బాండ్ చలనచిత్రాలను నిస్సంకోచంగా తీసివేసారు, అత్యుత్తమ భారతీయ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడానికి ఎటువంటి ప్రయత్నం లేదా ఖర్చు లేకుండా చేసారు మరియు ప్రతి అన్యదేశ లొకేల్ డబ్బు (నేను 11 దేశాలను లెక్కించాను) యాక్సెస్‌ని ఇవ్వగలవు. ఇది ప్రాపంచిక మోటర్‌బైక్‌ల నుండి బస్సులు మరియు రైళ్ల పైభాగానికి, మంచుతో నిండిన జలపాతాల మీదుగా, కూలిపోతున్న వంతెనల మీదుగా, ఆకాశంలో, భారీ మెకనైజ్డ్ రెక్కలతో ఎగురుతూ, ఒక హెలికాప్టర్ నుండి మరొక హెలికాప్టర్‌కు ఊగుతూ, వెంబడించడానికి మరియు పోరాడడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తుంది. వైర్లపై, హిమపాతంలో ఒక కొండపై శిథిలమైన చెక్క నిర్మాణాలలో. విలన్ ఒకేసారి రెండు హెలికాప్టర్లను మాన్యువల్‌గా పట్టుకుని కదులుతున్న వాహనం పైభాగానికి బిగించిన సంఘటన కూడా ఉంది. స్పై థ్రిల్లర్ ట్రోప్‌లు సెంటిమెంట్ డైలాగ్ మరియు నేషనలిస్ట్ జింగోతో కళాత్మకంగా అల్లినవి, గతకాలపు లౌకిక భారతదేశం మరియు ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమ యొక్క శక్తి కోసం ఆరాటపడుతున్నప్పుడు ఒకరి దేశం కోసం కర్తవ్యం, త్యాగం మరియు బలిదానం వంటి



ఆదర్శాలను తెలియజేస్తాయి. ప్రతి ఎపిసోడ్ జాగ్రత్తగా (మరియు విజయవంతంగా) జనాల నుండి ఉత్సాహపూరితమైన ఆనందాన్ని పొందేందుకు రూపొందించబడింది.

అదృష్టవశాత్తూ, చలనచిత్రం వన్-మ్యాన్ షోగా చూపబడలేదు మరియు స్టార్‌ను ప్రదర్శించడానికి కేవలం ఆసరాగా కాకుండా సహాయక పాత్రలకు స్థలం మరియు ఏజెన్సీ ఇవ్వబడింది. పఠాన్ అరుదైన సందర్భాల్లో విలన్‌గా కనిపిస్తాడు మరియు హీరో కంటే హీరోయిన్ మరింత అథ్లెటిక్‌గా ఉంటాడు మరియు ఈ వాస్తవాలను వివరించే ప్రయత్నం లేదు. మహిళలు రక్షింపబడాలని ఎదురుచూస్తున్న బాధితులు కాదు, నాయకులు మరియు రక్షకులు. నేను ఫ్లోరిడాలోని ఒక థియేటర్‌లో కేవలం కొద్ది మంది వ్యక్తులతో చూశాను, కానీ భారతదేశంలోని ప్రేక్షకుల నుండి ఈ చిత్రానికి ఎంత ఉన్మాద స్పందన లభిస్తుందో నేను ఊహించగలను. చెడ్డవాళ్లతో పోరాడేందుకు టైగర్ పఠాన్‌లో చేరినప్పుడు, అది 'భాగ్ అర్జున్ భాగ్' స్థానంలో 'భాగ్ పఠాన్ భాగ్'తో 1995కి తిరిగి వెళ్లినట్లు అనిపించింది! ఇద్దరు వృద్ధాప్య సూపర్‌స్టార్‌లు పదవీ విరమణ ప్రణాళికల గురించి ఆలోచించి, లాఠీని అప్పగించడానికి తగిన వారసులు తమకు లేరని పరస్పరం నిర్ణయించుకున్నప్పుడు, ప్రేక్షకులు వారితో హృదయపూర్వకంగా అంగీకరిస్తారు!

క్లుప్తంగా చెప్పాలంటే, సినిమా నచ్చిందా అని ఒక మిత్రుడు నన్ను అడిగినప్పుడు నేను చెప్పినది చెబుతాను. నేను హిందీ చిత్రాలపై పెరిగాను, ఏమి ఆశించాలో నాకు బాగా తెలుసు మరియు నేను నిరాశ చెందలేదు. అన్ని లోపాలతో, పఠాన్ వినోదాత్మకంగా ఉంది. మీరు స్నేహితుల బృందంతో వెళితే, పాప్‌కార్న్ టబ్ మరియు పెద్ద సోడా (లేదా సమోసా మరియు చాయ్ అందించే థియేటర్‌లో మీరు అదృష్టవంతులైతే) పొందండి, మీరు రెండున్నర గంటల కార్నీ డైలాగ్ ద్వారా నవ్వవచ్చు మరియు నమ్మశక్యం కాని పరిస్థితులు. షారుఖ్ సినిమా కాకపోతే ఓటీటీ రిలీజ్ కోసం వెయిట్ చేసేవాడిని. నేను దానిని స్ట్రీమింగ్ సర్వీస్‌లో చూసినట్లయితే, నేను సినిమా మొత్తాన్ని 30 నిమిషాల్లో పూర్తి చేసి ఉండేవాడిని. కానీ, కోవిడ్ హిట్ అయినప్పటి నుండి థియేటర్‌లను విడిచిపెట్టిన సినీ ప్రియుడిగా, నేను మరోసారి పెద్ద స్క్రీన్‌పై ఆకర్షణను అనుభవించాను మరియు నేను మరిన్నింటి కోసం తిరిగి వస్తానని నమ్మకంగా ఉన్నాను!

– మాలా చక్రవర్తి పీహెచ్‌డీ I.I.T నుండి అమెరికన్ ఉమెన్స్ ఫిక్షన్‌లో ఢిల్లీ యూనివర్సిటీ ,స్మిత్ కాలేజ్, మసాచుసెట్స్ ఇంగ్లీష్ , అమెరికన్ స్టడీస్‌లో మాస్టర్స్ డిగ్రీలు. ఆమె కోల్‌కతాలోని జాదవ్‌పూర్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ఉమెన్స్ స్టడీస్‌లో , హెూనోలులులోని మనోవాలోని యూనివర్శిటీ ఆఫ్ హవాయిలో ఉమెన్స్ స్టడీస్ ప్రోగ్రామ్‌లో పనిచేశారు.


## RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699 rajadhanivartalu.com

### విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిడికె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666
ఇమెయిల్: info.guntur@gemspublicschools.co.in
వెబ్ : gemspublicschool-guntur.co.in
ఫేస్బుక్ : @gpsguntur

### హాస్పిటల్స్

- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యం.ఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- **సాగర్ బోర్ వెల్స్** **ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి 981075683,652246869**
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 87902 27564
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

### సంస్థలు / విక్రేతలు

- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్,9394139239, 8143444459
- ఎథ్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్స్, 001-2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దిసూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

### ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

### వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

### • Apartment for Sale

Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750 Northeast facing * Car parking available * 3rd floor, 3 bed rooms #Apartment construction in 2017, 4 years old, Call : 9440662699

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

**CONTRACT PROJECT JOBS**

1) 2 years Java experience who are interested to work on C++ and QT programming work - 4 positions

2) 2 years in database experience - 2 positions

3) 2 years in Networking - 1 position

4) 2 years in Testing- 2positions
5) 2 years in GIS experience - 3 positions

Contact:
Ramana-+919949794297
ramana@sresol.com







Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com